# కథ

''రేయ్, ఆ కిషోర్ గాంగును ఎవరో చావ చితక్కొట్టి పడేసారట, యిప్పుడే వాళ్ళని హాస్పిటల్లో చేర్పించారట. చాలా దారుణంగా చచ్చేలా కొట్టారట. అందరూ అనుకోవడం ఆ కొట్టిన వాళ్ళెవరో కానీ చాలామంది ఉండచ్చనీ, అందులోనూ వాళ్ళంతా ట్రైన్డ్ పర్సన్సే అయి ఉంటారనీ సెంటర్లో ఒకటే గోల గోలగా ఉంది'' పరుగు పరుగున వచ్చాడేమో ప్రతాప్ వగరుస్తూ చెప్పాడు కాలేజీలో మిగతా ఫ్రెండ్స్‌తో.

కాలేజీ అంతటా అదే సెన్సేషనల్ న్యూస్ అయిపోయింది.

స్టూడెంట్స్ అంతా గుంపులు గుంపులుగా చేరి అదే విషయం ఆనందాశ్చర్యాలతో చర్చించుకుంటున్నారు.

''మా బాగా అయింది వెధవలకు. లేకపోతే కాలేజీకి వచ్చేది చదువుకోడానికో లేక అమ్మాయిల వెంటపడి ఏడిపించడానికో..కొన్నాళ్ళపాటయినా అమ్మాయిలంతా హాయిగా ధైర్యంగా తిరగొచ్చు కాలేజీ కాంపస్‌లో'' హాయిగా నిట్టూరుస్తూ ఆనందంగా అంది సౌందర్య.

నిజంగానే పేరుకు తగ్గట్లు అందానికి నిర్వచనంలా ఉండే ఆమెను ఈ బాచ్ ఏడిపించని రోజు లేదు. మధ్య తరగతి నేర్పిన ఒద్దికతో చదువుకోక తప్పని పరిస్థితిలో వాళ్ళను మనసులోనే శపిస్తూ భయం భయంగా గడుపుతోంది ఆ అమ్మాయి.

''అవునుగానీ అసలు ఎవరయి ఉంటారం టావ్ వాళ్ళను అంతలా బాదింది. ఈ వెధవలను చూస్తే ఆడపిల్లల వెంట పడటమే కానీ రాజకీయపు గొడవలూ, కక్షలూ ఉన్నట్లు లేవు. ఎవరయితే ఏం లే..మంచి పనిచేశారు'' అంది నీరజాక్షి. చిన్న చిన్న పిల్లికళ్ళ పిల్ల నీరజాక్షిని వాళ్ళు ఏడిపించని రోజు లేదు మరి.

''ఏమే రోజా! అందరం ఇంత హుషారుగా డిస్కస్ చేసుకు సెలబ్రేట్ చేసుకుంటుంటే నువ్వే మిటే ఉలకవ్..పలకవ్. వాళ్ళనలా చితకబాదడం నీకు నచ్చలేదా ఏమిటే?'' అడిగింది సోడాబుడ్డి కళ్ళద్దాల అరవింద.

''పోనిద్దూ ఎవరెలా పోతే మనకేం. అయినా పాపం అంతలా బాదడం అన్యాయమేగా'' అంది రోజా అమాయకంగా.

''ఓసినీ..వాళ్ళ తరపున వాకాల్తా పుచ్చుకున్నావా ఏమిటి. నిన్ను పెద్దగా ఏడిపించలేదుగా. అయినా పల్లెటూరి గబ్బిలాయివి నిన్ను ఎవరు ఏడిపిస్తారులే'' అంది అల్ట్రామోడ్రన్‌గా ఉండే అంబుజ.

లేతగా అరవిరిసిన గులాబీలా ఉండే రోజా అందంగా ఉండటమే కాదు అణకువగా ఉండి మంచి తెలివితేటలతో క్లాస్ ఫస్ట్ వస్తుంది. నెమ్మదిగా తన పనే

## ఈ గులాబీకి ముళ్ళున్నాయ్

మిటో తనే మిటో అన్నట్లు ఉండే ఆ అమ్మాయి అంటే అటు లెక్చరర్లకూ యిటు స్టూడెంట్స్‌కు కూడా అభిమానమే.

''అవునూ... యింతకూ నిన్న మన అమ్మును అసభ్యంగా అవమానించి బాగా అల్లరి పెట్టేరట కదా కాంటీన్ దగ్గర ఈ వెధవలు, కొంపదీసి అదిగాని వాళ్ళ వాళ్ళెవరిచేతనయినా వీళ్ళని బాగా తన్నించిందంటావా'' అనుమానం వెలిబుచ్చింది బుచ్చిలక్ష్మి.

''ఆ... దాని ముఖం.. దానికంత ధైర్యం కూడానా. గట్టిగా మాట్లాడటమే రాదు దానికి, అయినా దానికి ఓ బామ్మ తప్ప ఎవరూ లేరు దాని తరపున వకాల్తా పుచ్చుకుని వీళ్ళని దండించడానికీ శిక్షించడానికీ. అయినా పాపం అది నిన్న జరిగినదానికే ఠారెత్తి, అది ఈరోజు కాలేజీకి కూడా రాలేదు'' అంది ప్రసూన.

''అవునే పాపం. దానికి ఈ వార్త చెప్పినట్లూ ఉంటుంది, అదెలా ఉందో చూసినట్లూ ఉంటుంది. ఈ గొడవతో యింక ఈ పూటికి ఎలానూ క్లాసులు జరగవ్‌కానీ ఓసారి వాళ్ళింటికి వెడదాం వస్తారా'' అంది రోజా.

''మేం రాం! దానికి బెస్ట్ ఫ్రెండ్ నువ్వేగా..నువ్వెళ్ళు..అది మాతో సరిగా మాట్లాడను కూడా మాట్లాడదు. తనే బాగా చదువుతుందని పెద్ద పోజు'' కినుకగా అంది అంబుజ.

''ఛ..అదేం కాదు పాపం అది అందరితో అంతలా కలవలేదు అంతే. సర్లే..అయినా నేవెళుతున్నా'' అంటూ రోజా బయలుదేరేసరికి-

''ఎంతైనా అది మన క్లాస్‌మేట్. దానికి ఎలా వుందో చూడాల్సిన బాధ్యత మనమీద ఉందే. వెడదాం రండి'' అంది ప్రసూన.

వాళ్ళు డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నారు. కో ఎడ్యుకేషన్ కావడం వలన యించుమించుగా ఏదో ఓరోజు ఆ కిషోర్‌గ్యాంగ్ బారిన పడని ఆడపిల్ల ఆ కాలేజీలో లేదనడం అతిశయోక్తి కాదు.

ఇంత గొడవ జరుగుతున్నా వాడిని కానీ, వాడి తోకలనిగానీ కాలేజీ వాళ్ళు ఏమీ చెయ్యరు. ఏ ఏక్షన్ తీసుకోరు. ఎందుకంటే వాడు బాగా డబ్బున్న వాళ్ళ అబ్బాయి. ఆ కాలేజ్ ఫండ్‌కు బోలెడు డబ్బులిచ్చే వాళ్ళలో వాళ్ళ బాబొకడు మరి.

ఆరోజు మొదలు ఎక్కడ ఏ ఆడపిల్లని ఏడిపించినా ఆ ఈవ్ టీజర్స్‌కు ఆరోజు రాత్రే దేహశుద్ధి, ఒళ్ళుహూనం చేసే కరాటే కిక్స్.

విజయవాడ ఈవ్ టీజర్స్‌కు పెట్టింది పేరు. ఇంక రోజూ ఏదో మూల చావుదెబ్బలు తినని వాడు లేడు. నగరంలో యిదొక సంచలనం అయిపోయింది.

అసలు అంత మహానగరంలో ఎక్కడ ఎవరు ఎవర్ని ఏడిపిస్తున్నారో ఈ 'బ్రూస్లీ అండ్ కో'కి ఎలా తెలిసిపోతోందో అన్నదే ఓ వింత అయింది. పత్రికల వాళ్ళకు కావలసినంత మేత. చూడని ఆ అభినవ బ్రూస్లీని ఎవరి యిష్టం వచ్చినట్లు వాళ్ళు ఊహించేసుకుని రోజుకో కథ అల్లేసి రాసి పడేస్తున్నారు.

అల్లరి చిల్లరి మగపిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటూ పోలీస్ కంప్లయింట్ యివ్వడం మొదలుపెట్టారు.

నిజంగా తప్పుచేసిన వాడిని దండించడం మంచిపనే అయినా చట్టాన్ని యిలా చేతిలోకి తీసుకోవడం నేరం కనుక యిలా రేవు పెట్టి ఉతికి ఆరేస్తున్న అభినవ బ్రూస్లీని త్వరలోనే పట్టుకొంటాం. కంగారుపడకండి అంటూ డి.జి.పి. శైలేంద్ర స్టేట్‌మెంట్ ఇచ్చారు.

రోజూలాగే బస్టాప్‌లో నుంచున్న కాలేజీ పిల్లలకు ఈరోజు పిచ్చిపిచ్చిగా వాగుతూ, తూలుతూ ఉన్న పెద్దరౌడీ ఒకడు దర్శనమిచ్చాడు. వరుసగా మూడు నాలుగు రోజులుగా ఇదే భాగోతం.



సాయంత్రం కాలేజ్ నుంచి వస్తున్న ఆడపిల్లలను చూసి వెంటపడి కించపరచి ''వాడెవడో గొట్టంగాడు మీకు రక్ష అనుకుంటున్నారా. ఇదిగో వీళ్ళని వాతో తీసుకుపోతున్నా ఎవడొచ్చి రక్షిస్తాడో రమ్మనండి చూద్దాం'' అంటూ చేతికి దొరికిన అంబుజ, ప్రసూనలను దొరకబుచ్చుకుని వాళ్ళు గింజుకుంటున్నా లెక్కచేయక లాక్కెళ్ళిపోగాడు ఆ రౌడీ.

అక్కడున్న వాళ్ళెవరూ అడ్డుకునే ప్రయత్నం కూడా చెయ్యలేదు.

''ప్చ్..పాపం ఈ రౌడీ వెధవకు ఈరోజుతో మూడింది, ఆ బ్రూస్లీ కిక్కులతో వీడి పని మటాష్'' అని పైకే అంటున్న ఆ జాలిని చూస్తే..వాళ్ళ నమ్మకాన్ని చూస్తే మతిపోయింది ఆ రౌడీకి.

ఆ రోజు రాత్రి ఆ షెడ్‌లో చాలా ఎలర్ట్‌గా ఎదురుచూస్తున్న రౌడీకి ఎదురుగా తోటకూర కాడల్లా వాడిపోయి వాలిపోయి స్పృహ తప్పి ఉన్న ఆ ఆడపిల్లలూ, వాళ్ళు యింకా యింటికి రాలేదని కంగారుపడే తల్లిదండ్రులూ గుర్తు వచ్చి విడిచిపెట్టేద్దామనుకున్నా..సాధ్యమైనంత త్వరలో ఆ బ్రూస్లీగాడిని పట్టుకోవాలనీ ఈ మిస్టరీని ఛేదించాలనీ, తనకు స్పెషల్ డ్యూటీ వేస్తూ చెప్పిన డి.జి.పి. మాటలు గుర్తొచ్చి వూరుకున్నాడు రౌడీ ఉరఫ్ ఎ.ఎస్.పి. అభినవ్.

ఉన్నట్టుండి షెడ్ తలుపు ఒక్క దెబ్బతో విరిగిపడింది. ఇంకా ఎంతోమందితో వస్తాడనుకున్న ఆ బ్రూస్లీ ఒక్కడే రావడం, ఒ... వేసుకుని ముఖానికి మాస్క్ ఉండి చూ... ానికి అర్భకంగా పిల్లాడిలా ఉన్న వాడిని చూ... ్తనే అభినవ్ ఎలర్టయిపోయి వెంటనే ఒడిసి ప... కుని మత్తు మందుంచిన కర్చీఫ్ ముక్కుక... పెట్టాడు. ఊహించని చర్య!

ఆ అభినవ బ్రూస్లీ- అభినవ్ ... లో స్పృహ తప్పి పడిపోయాడు. ఇంత సుకుమ... రంగా ఉన్నాడేమిటీ ఆడపిల్లలా అనుకుని వా... ని తేరిపార చూసిన ఎ.ఎస్.పి. కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి.

కారణం, ఆడపిల్లలా ఉండటం కాదు, ఆడపిల్లే అవడం. ఎందుకయినా మంచిదని, ఈ విషయం బయటపెట్టకపోవడమే మంచిదనిపించింది. ఇంకాసేపట్లో ప్లాన్ ప్రకారం తమ బలగాలు వచ్చేస్తే విషయం బయటపడి అమ్మాయి అల్లరయిపోతుంది. వీరనారి సంగతి ఏమిటో తరువాత తెల్సుకుందాం అనుకుంటూ ఆమెను జాగ్రత్తగా తన యింటికి తీసుకెళ్ళి పడుకోబెట్టాడు అభినవ్.

రూం లాక్ చేసి మళ్లీ ఆ షెడ్ దగ్గరకు వచ్చేసరికే పోలీసులు అక్కడున్నారు.

ఎ.ఎస్.పీని చూడగానే ఎలర్టయి, విష్ చేసి..

''సార్.. చిక్కాడా ఆ రౌడీ..'' అని ఆత్రంగా అడిగాడు.

ఆ ప్రశ్న వినగానే మనసులో గులాబీలా సుకుమారంగా ఉన్న 'ఆ అమ్మాయి' మెదిలి అప్రయత్నంగా పెదవులు నవ్వుతో విచ్చుకున్నాయి అభినవ్‌కు.

''ప్చ్..దొంగరాస్కెల్. చేతికి చిక్కినట్లే చిక్కి తప్పించుకుపోయాడు బేడ్‌లక్'' అన్నాడు విచారం నటిస్తూ.

''సార్..ఎంత మంది వున్నారు సార్? ఎలా ఉన్నారు? అసలు జమాజట్టీల్లాంటి రౌడీలనే మట్టి కరిపించిన వాళ్ళు మీరు, మిమ్మల్నేమీ చెయ్యకుండా వాళ్ళు పారిపోవడం ఏమిటి?'' సందేహంగా అడిగాడో కానిస్టేబుల్.

'వార్నీ..మన డిపార్ట్‌మెంట్‌లో యింకా ఇంకా యిలాంటి సరుకున్నవాళ్ళూ ఉన్నారన్నమాట' అనుకుంటూ.

''ఏముందీ నేనిలా అమ్మాయిలిద్దర్నీ ఎదురుగా ఉంచుకుని ఎవరికోసమో ఎదురు చూస్తూండటంతో వాడికి అర్థం అయిపోయింది మన ప్లాన్. 'ఆ పిల్లలకు ప్రమాదం ఏం లేదు.

మీనాక్షి శ్రీనివాస్



## చిన్నితెరపై పెద్ద తార

**బోనీతో పెళ్లయ్యాక వెండితెరకి దూరమైన అందాల తార శ్రీదేవి సహారా టీవీ వారు నిర్మిస్తున్న ఓ సీరియల్‌లో నటించనుంది. 'ఇయరీజ్ లూనీ' అనే ఈ సీరియల్ షూటింగ్ వేగంగా జరుగుతోంది. అయితే 'శ్రీదేవి ఇక నుంచి చిన్నితెరకే పరిమితం అవుతుంది, సినిమాల్లో నటించే యోచన ఆమెకి లేదు' అంటున్నాడు బోనీ. ఇదిలా ఉండగా అమ్మాయి పుట్టాక శ్రీదేవి ఇంకా గ్లామరస్‌గా తయారైందంటున్నారు. తమ అభిమాననటిని ఇకనుంచి చిన్నితెరపై చూసుకోవచ్చన్నమాట.**

వాడు పోలీస్‌మనిషి. మన కోసం ...టేసారు. కమాన్ పరిగెట్టండి' అంటూనే ఒ...ు వేగంగా పరిగెట్టాడు. వాడి వెనకే మిగతా...ళ్ళూ మాయమైపోయారు. వాళ్ళు య...హో మీద వచ్చారు. వాళ్ళను కొంత దూ... వెంటాడి లాభం లేక యిదిగో యి... వచ్చాను. నే వచ్చేసరికే మీరు ఉన్నారు'' కొంచెం అలసటగా ఆగాడు అభినవ్.

''సార్..పాపం ఈ అమ్మా... యిలు:..'' అడిగాడో కానిస్టేబుల్.

''ఆ..వీళ్ళు అరచి అల్లరి పెడ... రేమో అని కొంచెం మత్తుమందు వా...న చూపానంతే. జస్ట్ కాసేపటిలో స్పృ...లో కొచ్చేస్తారు. ఏయ్ వన్ నాట్ టూ ...ంచెం నీళ్ళందుకో'' ఆజ్ఞాపించాడు అభి...

''వీళ్ళవాళ్ళు ఎంత కంగారు...తున్నారో పాపం వీళ్ళను జాగ్రత్తగా ఇంటి దగ్గ... దింపేసి రండి. ఆ..వద్దు వద్దు నే... కూడా వస్తాను. మన జీప్‌లో వ... జనాలు అపార్థం చేసుకుంటారు... ఆటో పిలవండి'' అంటూండగా సెల్‌ఫోన్ రింగయింది.

''జస్ట్ ఎ మినిట్ ఎస్. ఎ.ఎస్.పి. అభినవ్ హియర్ సర్.. గు... మార్నింగ్ సర్. వచ్చాడు సర్. కా... మన ప్లాన్ తెల్సిపోయినట్టుంది. ... చేతికి చిక్కకుండా పారిపోయా... సర్.''

''సారీ సర్..ఈ ఆడపిల్లల్ని వా...) యిళ్ళలో భద్రంగా దింపి వస్తాసార్. రేపు మా...ర్నింగ్ కలుస్తా సార్. ఉంటా సార్'' అంటూ సెల్ ...ఫ్ చేసాడు అభినవ్.

అతని మనసంతా తన యింట... దింపిన ఆ అమ్మాయి మీదే ఉంది. అయితే ...ళ్ళో ఉన్న రౌడీ షీటర్స్ మీదా, ఈవ్ టీజర్ మీదా విరుచుకు పడుతున్నది ఒక అమ్మాయ... ? ఇది కలా నిజమా ..ఇదే కనుక నిజం అ...తే యిట్స్ రియలీ గ్రేట్.

''సార్. ఆటో రెడీసార్'' అంట... స్పృహ లేక వాలిపోయి వున్న ఆ అమ్మాయిల ...ఖాన నీళ్ళు కొట్టి వాళ్ళకు స్పృహ తెప్పించాడో ...నిస్టేబుల్.

వాళ్ళకు విషయం వివరించి ...ైర్యం చెప్పి ఆటోలో కూలేసి వాళ్ళ వాళ్ళ యి...కు దిగబెట్టి వాళ్ళ పేరెంట్స్‌కు తన ఐడెంటిటీ చూపి నచ్చ చెప్పి ఆ పిల్లలను నాల్గురోజులు ...లేజీకి పంప కండి. బాగా భయపడ్డారు అంట... జాగ్రత్తలు చెప్పి యిల్లు చేరాడు అభినవ్. అప్ప...కి తెల్లవారు ఝాము మూడు గంటలయింది.

ఓ మంచి పనిచేస్తున్న వాళ్ళను పట్టుకోవడం కోసం యింత చేసి, తమ తమ ఆడపిల్లల్ని బజార్న పడేసినందుకు వాళ్ళకు బాగా కోపం వచ్చినా, పోలీసువాళ్ళతో గొడవ ఎందుకులే అని చేసేది లేక ఊరుకున్నారా తల్లిదండ్రులు.

తను తిరిగి వచ్చేసరికి స్పృహ రాకపోదులే అన్న అనుమానంతో ముందుగా కాళ్ళూ చేతులు కట్టేయడం మంచిదయింది. అప్పటికే స్పృహలో కొచ్చి విడిపించుకోవాలని విశ్వప్రయత్నం చేస్తోంది ఆ అమ్మాయి. తాళం తీస్తున్న చప్పుడికి చప్పున కామ్ అయి ఉండిపోయింది.

లోపలికి వచ్చి మళ్ళీ డోర్ లాక్ చేసి ఆ అమ్మాయి స్పృహలోనే ఉందని పసిగట్టిన అభినవ్ నవ్వుకున్నాడు. మళ్ళీ తన మీద ఎటాక్ చేస్తుందా అనుకుంటూ.

''నేను ఎ.ఎస్.పి. అభినవ్. ఇదిగో నా ఐడెంటిటీ. నీకేం ప్రమాదం లేదు. నన్ను నమ్ము, గొడవ చెయ్యకు'' అంటూ కట్లు ఊడదీసాడు అభినవ్.

అతనిని కోపంగా చూసి ''ఎ.ఎస్.పి. ... ఉండీ యిదేమిటి మరి..మా ఫ్రెండ్స్‌ని ... చేసావ్'' అని అడిగింది.

''వాళ్ళు క్షేమంగా ఇల్లు చేరారులే ... ఇదిగో ఈ అభినవ బ్రూస్లీగారిని పట్టు...వడం కోసం ఆడిన డ్రామా యిది. ... ఆడపిల్లవని తెలియగానే జాగ్రత్త... తెచ్చి నా రూంలో బంధించా అల్లరి... పోతావని. యిప్పుడు చెప్పు. ...వరు. ఎందుకిలా చేస్తున్నావ్? గులాబీలా సుకుమారంగా ఉన్న నువ్వు యింత రిస్క్ తీసుకుని ఎందుకిలా చేస్తున్నావ్?'' అడిగాడు అభినవ్.

''ఈ గులాబీకి ముళ్ళున్నాయ్. అయినా నా వివరాలతో మీకు పనేమిటీ? నన్ను అరెస్టు చెయ్యడానికే యిదంతా అన్నారు కదా మరి..అరెస్టు చెయ్యకుండా యిదంతా ఏమిటీ. అరెస్టు చెయ్యండి. ఆడపిల్లల జీవితాలతో ఆటలాడుకునే రౌడీ వెధవలనొదిలేసి, వాళ్ళకు బుద్ధి చెబుతున్నందుకు నన్ను పట్టుకు కేసు పెడతారన్నమాట. అందుకే మన పోలీస్ డిపార్ట్‌మెంట్ అంటే అందరికీ అంత మంట. వాళ్ళు చెడుకే కాపుకాస్తారని అందరూ అనే మాట నిజమేనన్నమాట.'' ఆ అమ్మాయిని చూస్తే తమాషాగా వుంది అభినవ్‌కు.

''సరే..నీ పేరేమిటీ? నువ్వెవరూ..ఎక్కడుంటావ్?'' అడిగాడు.

''రాసుకోండి. ఉగ్రవాదనో, నక్సలైట్ అనో నా పేరుతో మీకు పనేంటి? నేను చెప్పను'' మొండిగా అంటున్న ఆ అమ్మాయిని తక్షణ ముద్దు పెట్టుకోవాలనిపించింది అభినవ్‌కు.

బాప్ రే. అందంగా అమాయకంగా సుకుమారంగా ఉన్న ఈ అమ్మాయికి యింత కోపం ఏమిటీ అనుకున్నాడు.

''చూడు డ్యూటీలో భాగంగా నిన్ను పట్టుకున్నా..నిన్ను పోలీసులకు అప్పజెప్పే ఉద్దేశ్యం ఉంటే యిలా తెచ్చి యిక్కడెందుకు వుంచుతాను చెప్పు. నన్ను అర్థం చేసుకో. నీకు భయమేమీ లేదు. మీ యింటి దగ్గర జాగ్రత్తగా దింపుతా. ఇదంతా మరచిపో..నేనూ మరచిపోతా నువ్వు చేస్తున్నది మంచిపనే అయినా ...ంత ప్రమాదమో నీకు అర్థం కావడం లేదు. ... కొట్టిన వాళ్ళెవరూ ప్రొఫెషనల్ గూండాలు ... కనుక, అల్లరి చిల్లరిగా అమ్మాయిల వెను...ే అల్లరి మూకలు గనుక సరిపోయింది. ... ఎదురుచూడని విధంగా నువ్వు మీద పడి ...క్

యిస్తే రెడీగా లేరు గనుక దెబ్బ..ని పడిపోయారు. అదేవాళ్ళు తిరగబడి నిన్ను ..ట్టుకుంటే ఎంత ప్రమాదమో ఆలోచించావా'' అభినవ్ మాటలకు ఫక్కున నవ్వింది ఆ అమ్మాయి.

''ఎందుకు నవ్వుతున్నావ్? సరే నీ దొరికినట్లే దొరికి పారిపోయావు. కాబట్టి ..కోసం వేట యింకా ఉధృతం చేస్తారు. సో నా మాట విని నువ్వు కొన్నాళ్ళు ఈ పని మానెయ్. మంచిదా విని కదూ..''

''సరే..తెల్లారకుండా నేనిల్లు చేరాలి. త్వరగా న్ను పోనీండి. ప్లీజ్. ఎవరికీ ఈ విషయం చెప్పకండి. చెబితే నాకేదో అవుతుందన్న భయంతో కాదు ఈ మాట చెబుతున్నది. ఇప్పుడిప్పుడే ఆడపిల్లలను వేధించే ఈవ్ టీజర్లకు భయం పట్టుకుంది. వాళ్ళు భయపడి అయినా వేధించడం మానేసారు. ఇప్పుడు నేను అమ్మాయినని వాళ్ళకు తెలిస్తే ఆ భయం ఉండకుండా పోతుంది. ఎంతయినా ఆడపిల్లలే తేలికగా తీసేసే నైజం ఉన్న సమాజం కదా మనది. అందుకని...'' అభ్యర్థిస్తూ అడిగింది.

''సరే..నీ పేరేమిటి? నీకు మార్షల్ ఆర్ట్స్ తెల్సని నువ్వు చెప్పకపోయినా తెలుస్తుంది నువ్వు యిదివరకు కొట్టిన వాళ్ళ దెబ్బలబట్టి. ఇదంతా ఏమిటి?''

''ఏం. నాకు కరాటే, జ్యూడో లాంటి మార్షల్ ఆర్ట్స్ అన్నింటిలోనూ ప్రావీణ్యం ఉంది. మేం ఈ ఊరికి కొత్తగా వచ్చాం. ఇక్కడ ఈవ్‌టీజింగ్ లిమిట్స్‌దాటిపోయింది. ఇలాంటి దానికే నా ఫ్రెండ్ ఒకమ్మాయి బలయిపోయింది. ఈ పోలీసులూ, ఈ వ్యవస్థ వాళ్ళనేమీ చెయలేక ఆడపిల్లలే జాగ్రత్తగా ఉండు. ఒక్కదాని బయటకు వెళ్ళకు, ఎవరేమన్నా మాట్లాడకు అంటూ మాకు నీతులు చెపుతుంది. అందుకే నేను దీనిని నిర్మూలించడానికే కంకణం కట్టుకున్నా, తెలిస్తే అందరిలాగే మా తల్లిదండ్రులూ ఒప్పుకోకపోవచ్చు. అందుకే పగలు కాలేజీలో తెలిసే వివరాలు ఆధారంగా చేసుకుని, ఎక్కడెక్కడ ఈ బాధ ఎక్కువగా ఉందో, ఎవరి వల్లనో ఐడెంటిఫై చేసి, వాళ్ళ వివరాలు సేకరించుకుని రాత్రి నా గదిలో పడుకున్నట్లే పడుకుని లోపలి వైపు తలుపు మూసుకుని బాల్కనీ నుంచి బయటకు వెళ్ళి వాళ్ళని చావగొట్టి మళ్ళీ మామూలుగా నా రూంలోకెళ్ళి పడుకుంటా. మీరన్నట్లే నేను చేస్తున్న పని ప్రమాదమని నాకు తెలుసు, కానీ నాకు ఆ భయం లేదు. ..వయా మ్ము కాదులే అన్నట్లు ఉండక ఈ కొంతమందినయినా ఈ దుర్మార్గపు చేష్టల నుండి కాపాడాలనే ఇలా చేస్తున్నా. మీ పోలీసులు ఎలాగూ చెయ్యని, చెయ్యలేని పని నేను చేస్తున్నా సర్. యింక నన్ను విడచి పెట్టండి. మీకు పుణ్యం ఉంటుంది ప్లీజ్'' తను చెప్పదల్చుకున్నది చెప్పింది.

''సరే..నువ్వెవరో, ఏమిటో నాకు చెప్పకు. కానీ నా మాట విని కొన్నాళ్ళు నీ వీరవిహారం ఆపెయ్. మా డి.జి.పి. చాలా పట్టుదలగా ఉన్నాడు నిన్ను పట్టుకోవాలని. అదృష్టం, యింత వరకూ అందరూ నిన్ను మగవాడిగానే అనుకుంటున్నారు'' మళ్ళీ నచ్చచెప్పాడు అభినవ్.

''ఎందుకు? ఎందుకు నన్ను పట్టుకోవాలనుకోవడం. అదేదో ఆ రౌడీ వెధవలని, ఈవ్ టీజర్స్‌నే పట్టుకుంటే సరిపోతుందిగా.'' ఆవేశంగా అంది.

''వాళ్ళను పట్టుకుంటే వెంటనే విడిచి పెట్టమనీ, ఫలానా వాళ్ళ తాలూకా అనీ పైరవీలూ..కాకపోతే బెదిరింపులూ. అసలు పెద్ద సంచలనాన్ని సృష్టించిన నిన్ను పట్టుకుంటే ఈ గొడవలే ఉండవుగా అందుకు. సరే నువ్వు యిప్పుడిలా మగరాయుడిలా వెడితే ఎవరికైనా అనుమానం రావచ్చు'' మాట పూర్తవకుండానే అమ్మాయి బాత్‌రూమ్‌లోకి వెళ్ళి రెండు నిముషాల్లో తిరిగి వచ్చింది.

ఆశ్చర్యం, చక్కటి పరికిణీ, ఓణీ, అందమైన వాల్జడ. అంతటి ఎ.ఎస్.పి. రెప్పవాల్చడం మరచిపోయి ఆమెనే చూస్తూండిపోయాడు. చేతిలో చిన్న ఎయిర్ బ్యాగ్. ఎవరైనా చూసినా ఆమె ఏదో ట్రయిన్ దిగి ఊర్నించి వస్తున్నట్లు ఉంది వాలకం.

''నువ్వెన్ని చెప్పినా నిన్ను ఒక్కదాన్ని పంపడం నావల్ల కాదుగానీ, రా వెలుగు రాకుండా నిన్ను మీ యింటి దగ్గర డ్రాప్ చేస్తా'' అంటూ బయలుదేరాడు అభినవ్.

''ఆ వంకతో నా గురించి తెల్సుకోవాలనా'' అల్లరిగా నవ్వింది.

''ఛ..నీ గురించి తెల్సుకోవాలంటే రేపేపాటికి యిక్కడ ఉండే తెల్సుకోగలను ఏమనుకుంటున్నావో. సరే..సరే త్వరగా రా, మళ్ళీ తెల్లవారితే మీ యింట్లో కంగారుపడతారు'' అంటూ ఆమెను బండిమీద ఎక్కించుకుని తను చెప్పిన వీధి చివర వదిలి పెట్టాడు అభినవ్.

ఆమె వెళ్ళినదిక్కే చూస్తూ ఎంత చక్కనిది ఈ పిల్ల..దానికి తోడు ఆ ధైర్యం, తెలివి మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు అభినవ్.

''ఏమయ్యా..ఏదో పొడిచేస్తావని స్పెషల్ డ్యూటీ వేస్తే యిద్దరు ఆడపిల్లలను అల్లరి పెట్టావ్ తప్ప అసలువాడిని పట్టుకోలేకపోయావ్. ఏం ఎ.ఎస్.పి.వయ్యా నువ్వు. అయినా మా అనుభవం, నిన్నకాక మొన్న సివిల్ సర్వీసెస్ పాసయి డైరెక్టుగా వచ్చిన వాళ్ళకి ఎలా వుంటుందయ్యా ఏదో నాలుగు ముక్కలు బట్టీపట్టి పరీక్షలు పాసవడం తప్పితే.'' అక్కసుగా అన్నాడు డీజీపీ.

''సార్..అసలు యిదంతా చేస్తున్నది ఆడపిల్లేనేమో అనీ నా..''

మాట పూర్తవకుండానే ఫెళ్ళున నవ్వి డి.జి.పి- ''ఏం తెలుగు సినిమా ఏదయినా చూసావా. విజయశాంతి లెవెల్లో ఆడపిల్ల ఫైటింగులు చెయ్యడానికి యిది తెలుగు సినిమా కాదయ్యా'' అన్నాడు.

ఆ అమ్మాయిని చూసిన మొదటి క్షణంలోనే మనసు పారేసుకున్న అభినవ్ ఆ పిల్ల వెంటబడి ప్రేమతో వేధించి, ఒప్పించి, ఆమె తల్లిదండ్రులనీ ఒప్పించి ఆమెను సాధించాడు అభినవ్.

''నువ్వు చేసిన పని మంచిదే అయినా, మార్గం సరైనది కాదు. ఎంతమందిని నువ్వు రక్షించగలవ్, ఎంతమందితో ఫైట్ చెయ్యగలవ్, అందుకే ప్రతి ఆడపిల్లలో ధైర్యం కలిగించి, ఎంతో కొంత మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఆత్మ రక్షణకు మంచిదని చెప్పి, వాళ్ళ రక్షణ వాళ్ళు చేసుకోగలిగేలా చెయ్యాలి'' అంటూ తమ పెళ్ళయిన వెంటనే రోజా చేత కరాటే స్కూలు పెట్టించాడు అభినవ్.

రోజా కూడా అభినవ్ చెప్పిన దానిలోని నిజాన్ని గ్రహించి కరాటే, జ్యూడో లాంటివి ఆత్మరక్షణకి ఎంత ఉపయోగమో చెప్పి, చాలామంది ఆడపిల్లలను ఒప్పించి శిక్షణ ఇవ్వసాగింది.

గులాబీ ఎంత అందమైనదయినా దానికి రక్షగా ముళ్ళుంటాయ్ అందుకే దాన్ని చూసిన వెంటనే వెనకా ముందూ చూసుకోకుండా ఠక్కున తెంపలేరు. అలానే రోజా కూస్తో కరాటే తెల్సున్న పిల్లలంటే ఏ రౌడీ వెధవ పళ్ళికిలిస్తాడు చెప్పండి.

